క్లుప్తంగా

పారిశుధ్య కార్మికుల ఆందోళన


పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు

యర్రగొండపాలెం: తాము చేసిన పనికి వేతనాలు ఇవ్వకుండా తీవ్ర జాప్యం చేస్తున్నారని స్థానిక పంచాయతీ పారిశుధ్య కార్మికులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ మేరకు పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అరకొర జీతాలతో జీవనం సాగిస్తున్న తమకు గత 13 నెలల నుంచి వేతనాలు ఇవ్వడం లేదని, ఇదేమిటని అడిగితే రెండు రోజుల్లో చెల్లిస్తామని కాలం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం నుంచి పారిశుధ్య కార్మికులు విధులకు హాజరు కాకపోవడంతో పట్టణంలో ఎక్కడి చెత్త అక్కడే నిల్వ చేరింది. పట్టణంలో పారిశుధ్యం లోపించడంతో దోమల బెడద పెరుగుతుందని, దీంతో అంటువ్యాధులు సోకే అవకాశం ఉందని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న డివైడర్లపై, రోడ్డుపై చెత్త కుప్పలు కుప్పలుగా పడి ఉండటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఆయా ప్రాంతాల్లో దుర్వాసన వెదజల్లుతోంది. వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించి పట్టణంలో పారిశుధ్యాన్ని కాపాడాలని వారు కోరుతున్నారు.


డివైడర్, రోడ్డుపై పేరుకుపోయిన చెత్త

ఖరీఫ్ పంటకు రైతులు సిద్ధం కావాలి


దొనకొండ: మాట్లాడుతున్న కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త


పెద్దారవీడు: డ్రోన్ టెక్నాలజీపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

దొనకొండ: ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని, పంటలు వేసుకునేందుకు రైతులు సిద్ధం కావాలని కృషి విజ్ఞాన కేంద్రం నోడల్ ఆఫీసర్ డాక్టర్ పి.వెంకటేశ్వరరెడ్డి సూచించారు. మండలంలోని చందవరంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్‌లో భాగంగా ప్రీ ఖరీఫ్ కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సదంర్భంగా వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్‌కు రైతులు శాస్త్రవేత్తల సలహాలతో పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. రైతుల అభ్యున్నతికి చేయూతగా అందించే వివధ రకాల పథకాల గురించి తెలిపారు. భూసార పరీక్షలు సాగుకు ముందే చేయించుకుని సాగుకు సిద్ధం కావాలన్నారు. ఖరీఫ్ పంటకు సన్నద్ధమయ్యే రైతులు వారి పొలాల్లో లో దుక్కులు చేపట్టాలని, తద్వారా భూమి నుంచి ఆశించే వేరు కుళ్లు తెగుళ్ల నుంచి పంటలు రక్షించుకోవచ్చని, అంతేకాకుండా కలుపును కూడా సమర్థంగా అరికట్టవచ్చని తెలిపారు. వరిలో రకాలు, మిరపలో కొమ్మ ఎండు తెగులు, కందిలో కాయ ఈగ, మచ్చల పురుగు బత్తాయిలో బూడిద రెక్కల పురుగు, పోషకాల లోపాలు నివారణకు సస్య రక్షణ, యాజమాన్య పద్ధతులు వివరించారు. వ్యవసాయాధికారి ఎస్.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఖాళీగా ఉన్న భూముల్లో అడవి మొక్కలు లేదా ఉద్యానవన పంటలను సాగు చేసుకుంటే వర్షాలు సకాలంలో కురవటానికి దోహద పడతాయన్నారు. రైతులకు 50 శాతం సబ్సిడీతో పచ్చి రొట్ట ఎరువులకు సంబంధించిన విత్తనాలు అందజేస్తున్నట్లు వివరించారు. గ్రామాల్లో ఏయే పంటలు అనుకూలంగా ఉంటాయి, ఏయే పంటలు సాగు చేసుకోవాలి, వాటి యాజమాన్య పద్ధతులు ఎలా చేపట్టాలో తెలిపారు. అదే విధంగా ఉద్యాన పంటలకు సబ్సిడీ ఉంటుందని తెలిపారు. రైతులు తమ సమస్యలను నేరుగా వ్యవసాయ సిబ్బందిని కలిసి పరిష్కరించుకోవాలని ఏఓ ఎస్.లక్ష్మీనారాయణ తెలిపారు. వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మిరపలో తెగుళ్ల నివారణపై అవగాహన

పెద్దారవీడు: విత్తన శుద్ధి చేసుకుంటే పంటలో వచ్చే పురుగులు, తెగుళ్లను చాలా వరకు నివారించుకోవచ్చని జిల్లా నోడల్ ఆఫీసర్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్, కేవీకే డాక్టర్ జి.రమేష్ అన్నారు. మండలంలోని పెద్దారవీడు, దేవరాజుగట్టు గ్రామాల్లో ప్రీ ఖరీఫ్ పంటలపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విత్తనాలు మంచివి తీసుకుంటే దిగుబడులు బాగా వస్తాయని చెప్పారు. కొన్ని తెగుళ్ల నుంచి కూడా కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. భూమిలో లోపాలు, సారవంతం వివరాలు తెలుసుకోకుండా పంట వేస్తే దిగుబడి తగ్గి, భూమి సారవంతం కోల్పోతుందన్నారు. పంటలు వేసే ముందు శాస్త్రవేత్తలను సంప్రదించాలని సూచించారు. కొత్తగా వచ్చిన డ్రోన్ టెక్నాలజీని వినియోగించుకోవాలని, ఏ విధంగా ఉపయోగించుకోవాలో ఆయన ప్రయోగాత్మకంగా రైతులకు చూపించారు. కోళ్ల పరిశోధన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి. ప్రకాష్ మాట్లాడుతూ కోళ్లలో రకాలు, వాటి పోషక విలువలు, కోళ్లలో వచ్చే వ్యాధుల నివారణ మార్గాల గురించి తెలిపారు. కొన్ని రకాల కోళ్లు పెంచితే రైతులు, మహిళలు ఆదాయ వనరులు పెంచుకోవచ్చన్నారు. ఉద్యాన అధికారి ఆదిరెడ్డి మాట్లాడుతూ కూరగాయలు, మిరప వేసే రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంచుకోవాలన్నారు. మిరపలో తెగుళ్లు సోకిన మొదటి దశలో రైతులు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని, పంట మొదటి దశలో వేపనూనె పిచికారీ చేయాలని చెప్పారు. నోడల్ ఆఫీసర్ కె. సంధ్యరాణి మాట్లాడుతూ భారత ప్రభుత్వం ద్వారా పీఎం కిసాన్, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, ప్రధాన మంత్రి కిసాన్ మాస్–ధన్ యోజన, వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి, నమో డ్రోన్ దీదీ, ప్రధాన మంత్రి సించాయి యోజన తదితర పథకాల గురించి వివరించారు. వీఏఏ ఆదిలక్ష్మి, కేవీకే సిబ్బంది, జిల్లా అనుబంధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట పూజల్లో బూచేపల్లి


పోలేరమ్మకు ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బూచేపల్లి

ముండ్లమూరు (కురిచేడు): ముండ్లమూరు మండలం పూరిమెట్లలో శుక్రవారం జరిగిన నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి నియోజకవర్గ శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. పోలేరమ్మ, అంకమ్మ, నాంచారమ్మల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే బూచేపల్లి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రంలో అరాచకపాలన నుంచి ప్రజలను కాపాడాలని, ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని ప్రార్థించారు. అనంతరం వేదపండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఆయన వెంట ఎంపీపీ సుంకర సునీతా బ్రహ్మారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


స్కాలర్ షిప్‌నకు ఎంపికైన లక్కవరం విద్యార్థినులు

ఎన్‌ఎంఎంఎస్‌లో విద్యార్థుల ప్రతిభ


కుందురు నిహారికరెడ్డి


గజ్జల ఉదయలక్ష్మి


కొండపర్తి వైష్ణవి


మేరీబాయ్ వడితే

కురిచేడు: ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో మండలంలోని బోధనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాల నుంచి 20 మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కె.పాపారావు తెలిపారు. పరీక్షలను ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహిస్తారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ.12 వేలు చొప్పున నాలుగేళ్లు స్కాలర్‌షిప్ ప్రభుత్వం అందజేస్తోంది. పరీక్షలకు బోధనంపాడు పాఠశాల నుంచి సుమారు 50 మంది విద్యార్థులు హాజరు కాగా 20 మంది స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. 145 మార్కులతో కుందురు హారికరెడ్డి జిల్లాలో మొదటి ర్యాంకు సాధించగా పుల్లలచెరువు బ్రహ్మణి 143 మార్కులతో రెండో ర్యాంకు, వేమా నవ్య 132 మార్కులతో తొమ్మిదో ర్యాంకు, వి.జయనాగాంకిత 13వ ర్యాంకు, పి.రజని 17వ ర్యాంకు, వి.సాయిసంజన 19వ ర్యాంకు, పి.పవన్‌కుమార్ 20వ ర్యాంకు సాధించారు. కురిచేడులోని వైఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గజ్జల ఉదయ లక్ష్మి ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు టీవీ సుబ్బారావు తెలిపారు. విద్యార్థులు, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు ఊట్ల శ్రీనివాసరావును ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు.

పుల్లలచెరువు: స్థానిక జెడ్పీ పాఠశాల నుంచి ఎన్ఎంఎంఎస్‌కు ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం ప్రేమ్‌జీ తెలిపారు. గురువారం విడుదలైన ఫలితాల్లో జెడ్పీ పాఠశాలలో చదువుతున్న కొండపర్తి వైష్ణవి, వడితే మేరీబాయ్‌లు ఎంపికయ్యారని, వారికి సంవత్సరానికి రూ.12 వేలు చొప్పన నాలుగు సంవత్సరాలు పాటు రూ.48 వేలు ప్రభుత్వం వారి బ్యాంక్ ఖాతాలకు జమ చేస్తుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

తాళ్లూరు: మండలంలోని లక్కవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థినులు ఎం.స్నేహ, టి.శిరీష, ఎం.ఇందిరా, బి.మాధురి (ఎన్ఎంఎంఎస్) నేషనల్ మెరిట్ మీన్స్ స్కాలర్షిప్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.అనంతనాభరావు తెలిపారు. వీరికి నాలుగు సంవత్సరాల వరకు ఉపకార వేతనం కేంద్ర ప్రభుత్వం అందించనుందని పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయుడు బెల్లం శ్రీను తెలిపారు. ప్రతిభ కనబరిచిన లక్కవరం గ్రామానికి చెందిన విద్యార్థినులను ప్రధానోపాధ్యాయుడు, పాఠశాల టీచర్లు, తల్లిదండ్రులు అభినందించారు.

తాళ్లూరు: మండలంలోని నాలుగు పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ అవార్డులకు ఎంపికైనట్లు మండల విద్యాశాఖాధికారులు జి.సుబ్బయ్య, ఎల్.సుధాకర్‌రావు తెలిపారు. తాళ్లూరులో సరస్వతి హైస్కూల్‌కు చెందిన చల్లా రేవతి, బి.ఈశ్వర్ నాయక్, ఏబీసీ హైస్కూల్‌కు చెందిన ఇడమకంటి స్నేహితారెడ్డి, అనపర్తి మైకేల్, తూర్పుగంగవరం గీతాంజలి హైస్కూల్‌కు చెందిన కె. మధుశివప్రసాద్, శారద హైస్కూల్‌కు చెందిన షేక్ మాలిక్‌లు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ఎంఈఓలు సుబ్బయ్య, సుధాకర్‌రావులు అభినందించారు.

షైనింగ్ స్టార్ అవార్డులకు ఏడుగురు ఎంపిక

యర్రగొండపాలెం: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్ అవార్డులు ప్రకటించింది. మండలం నుంచి ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారని ఎంఈవో పి.ఆంజనేయులు తెలిపారు. స్థానిక చైతన్య హైస్కూల్ విద్యార్థిని చేకూరి నాగసాయి వెంకట హాసిని, రైయిన్‌బో హైస్కూల్ విద్యార్థులు కె.విష్ణువర్ధన్‌రెడ్డి, రమావత్ హిమశ్రీ బాయి, నలంద హైస్కూల్ విద్యార్థులు పోలెబోయిన లోకేష్, కొత్తపల్లి విక్రమ్, కృష్ణవేణి హైస్కూల్ విద్యార్థిని కొప్పరపు వర్ష, గవర్నమెంట్ హైస్కూల్ విద్యార్థిని బొందిలి గాయత్రిలు ఎంపికయ్యారని ఆయన తెలిపారు.


హాసిని


హిమశ్రీ బాయి


విష్ణువర్ధన్‌రెడ్డి


లోకేష్


విక్రమ్


గాయత్రి

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట


నూతన యంత్ర పలకం ఏర్పాటు


అన్నదానంలో భక్తులు


ధ్వజ స్తంభం

పుల్లలచెరువు: స్థానిక శివాలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం వేదమంత్రాల మధ్య వైభవంగా నిర్వహించారు. శివాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవాన్ని ఆలయ ప్రధాన పూజారి వడ్లమాని గోవర్ధనాచార్యులు ఆధ్వర్యంలో మూడు రోజులుగా పూజలు, హోమాలు చేశారు. శుక్రవారం ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో భక్తులు విరివిగా పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పుల్లలచెరువుకు చెందిన శివం సీడ్స్ అధినేత ద్రోణాదులు వీరాంజనేయులు, నాగమణి దంపతులు ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఎస్ఐ సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉయ్యాల పోలేరమ్మకు ప్రత్యేక పూజలు

పెద్దారవీడు: మండలంలోని గొబ్బూరు సమీపంలో వెలసిన ఉయ్యాలా పోలేరమ్మ రెండో వార్షికోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయాన్ని సుందరంగా పూలమాలలు, మామిడి ఆకులతో అలంకరించారు. అర్చకులు భరద్వాజ ఆధ్వర్యంలో అమ్మవారికి అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. పసుపు, కుంకుమ, పట్టువస్త్రాలు, నిమ్మకాయలు, తమలపాకులు, వేపాకు, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని నైవేద్యం చెల్లించి మొక్కుబడులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం భక్తుల కోసం అన్నదానం ఏర్పాటు చేశారు.


ప్రత్యేక అలంకరణలో ఉయ్యాల పోలేరమ్మ అమ్మవారు

దొండపాడులో పోలేరమ్మకు పూజలు

దొనకొండ: మండలంలోని గంగదేవిపల్లి పంచాయతీ పరిధి దొండపాడు గ్రామస్తులు గురు, శుక్రవారాల్లో పోలేరమ్మ, బొడ్డురాయికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో నూతనంగా రామాలయం నిర్మించారు. 40 రోజుల క్రితం విగ్రహ ప్రతిష్ట, ధ్వజ స్తంభ ప్రతిష్ట చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఐక్యంగా పోలేరమ్మ, బొడ్డురాయి పూజలు చేశారు. మహిళలు తలంటి స్నానాలు చేసి నైవేద్యాలు సమర్పించారు. మా గ్రామం చల్లగా చూడమ్మా, పిల్లా పాపలు సుఖ శాంతులతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. పాడి పంటలు సమృద్ధిగా పండాలంటూ పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామస్తులు అన్నదానం చేపట్టారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.


పోలేరమ్మకు పూజలు చేస్తున్న మహిళలు

నూతన చర్చిని ప్రారంభించిన ఎమ్మెల్యే తాటిపర్తి


క్రైస్తవులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే తాటిపర్తి

త్రిపురాంతకం: నూతనంగా నిర్మించిన తెలుగు బాప్టిస్ట్ చర్చిని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ శుక్రవారం ప్రారంభించారు. మండలంలోని పాత అన్నసముద్రంలో నూతనంగ నిర్మించిన బాప్టిస్ట్ చర్చి ప్రారంభోత్సవం క్రైస్తవ ప్రార్థనల మధ్య వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు. చర్చి ప్రారంభోత్సం సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రైస్తవులు కలిసి మెలిసి ప్రేమ దయతో ఏసుక్రీస్తు మార్గంలో నడవాలని కోరారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. కార్యక్రమంలో ఎంపీపీ ఆళ్ల సుబ్బమ్మ ఆంజనేయరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎస్. పోలిరెడ్డి, నాయకులు పి.వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, శౌర, సరళ, రంగబాబు, గాలెయ్య, పిచ్చయ్య పాల్గొన్నారు.


చర్చిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తాటిపర్తి

వైఎస్సార్ సీపీ దర్శి మండల కమిటీ ఎంపిక

దర్శి (కురిచేడు): దర్శి మండల వైఎస్సార్ సీపీ కమిటీని ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఎంపిక చేశారు. మండల పార్టీ అధ్యక్షుడిగా వెన్నపూస వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులుగా కైపు సుబ్బారెడ్డి, బత్తినేని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శులుగా గొర్ల గోపాల్, కొరివి వెంకటేశ్వర్లు, చింతలపుడి శ్రీనివాసరెడ్డి, రుద్ర వెంకటరావు, కార్యదర్శులుగా ముసుగు గురవయ్య, మండపాటి వెంగయ్య, రాచపూడి యోహాను, సంగన నాగిరెడ్డి, బండారు వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ముప్పరాజు శ్రీను, జి.చిన్న కోటేశ్వరరావు, శాగం వెంకటరెడ్డి, అక్కిశెట్టి మల్లయ్య, అబ్బు కొండయ్య, జొన్నలగడ్డ కొర్నేలు, ఇల్లూరి మల్లికార్జునరెడ్డి, కావూరి భూషణరావు, మేడం వీర నాగిరెడ్డి, కొప్పుల శ్రీనివాసరెడ్డి, జింకల అంకిరెడ్డి, పులిమి ఆదెయ్య, బట్టు శ్రీను, వెన్నపూస నాగిరెడ్డి, నలదిమ్ము అయ్యపురెడ్డి, దారం వెంకటేశ్వరరెడ్డి, పోతంశెట్టి నరసింహారావు, గాలం కోటేశ్వరరావు, పేరం నాగార్జునరెడ్డి, నుసుం నాగిరెడ్డి, బత్తుల వెంకటేశ్వరరెడ్డి, పందిల్ల శ్రీను, కోరే రంగబాబు, రొక్కరోకల రవి, బండి కృష్ణారెడ్డిలను నియమించారు.

దొనకొండ మండలం..

దొనకొండ మండల అధ్యక్షుడిగా కాకర్ల కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా భీమినేని వెంకటేశ్వర్లు, ఇండ్లా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శులుగా వీరపునేని చెన్నయ్య, చింతగుంట్ల వెంకటేశ్వర్లు, కొన్నెబోయిన మూర్తయ్య, నాగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కార్యదర్శులుగా ఇరిగినబోయిన పాపారావు, పిక్కిలి అంకయ్య, బెజవాడ ఇరిమ్మయా, తమ్మినేని సుబ్బారెడ్డి, పత్తి వెంకట సుబ్బయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా చిలక భూషణం, మురికిపుడి పిచ్చయ్య, షేక్ జమాల్, ఓసూరి అంజిరెడ్డి, గుమ్మా ఎల్లయ్య, చొప్పరపు సాగర్‌బాబు, మురికిపూడి బాలయ్య, ఫణిదపు రామారావు, మునగాల వెంకటయ్య, దేశిరెడ్డి కోటిరెడ్డి, మైలా నాగిరెడ్డి, మూడమంచు వెంకటేశ్వర్లు, రామిరెడ్డి చిన్నపురెడ్డి, పెసల చిన్న నారాయణరెడ్డి, కంభం వెంకట రామిరెడ్డి, ఎండూరి అచ్చయ్య, కోట్ల ఫిలిఫ్, మూడమంచు చిన్న ముసలయ్య, యపర్తి బాల కాశయ్య, అల్లం రామయ్య, డోలా చంద్ర, తొలచూరి చిన్న వెంకటేశ్వర్లు, పోలా వెంకటేశ్వర్లు, బొరిగొర్ల వెంకటేశ్వర్లు, గుమ్మా కొండయ్య, వేమన బ్రహ్మారెడ్డి, బిందె రామ్మూర్తి, మిండ్ల వెంకటయ్య, సూరా వెంకటేశ్వరరెడ్డి, రామగిరి చిన్నహుస్సేన్, వినుకొండ సాల్మన్, పైడిపోగు మోహన్‌రావు, విప్పర్ల సుబ్బయ్య, పలుకూరి ఆదెయ్య, నీరుడి అచ్చయ్య, గోగుదేసి అల్లూరయ్య, కరణమం చిన్న వెంకటేశ్వర్లు, పరి వెంకటరావు, కనకం కోటేశ్వరరావు, బక్కా గురవయ్యలను నియమించారు.

కురిచేడు మండలం..

మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నాబత్తుల వెంకట సుబ్బయ్య, ఉపాధ్యక్షులుగా ఊట్ల వెంకటేశ్వర్లు, పోతిరెడ్డి నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా అంకె గోపాలకృష్ణ, సారెడ్డి నాగిరెడ్డి, పల్లె సుదర్శన్, మార్నెల్ల రామాంజనేయులు, కార్యదర్శులుగా బొమ్మతోటి చెన్నకేశవులు, బల్లిపల్లి సుబ్బారావు, యర్రగుంట్ల రోశయ్య, వరికూటి బ్రహ్మయ్య, మువ్వా శ్రీను, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బొమ్మినీడి చెంచయ్య, బొమ్మనబోయిన ఆంజనేయులు, వరికూటి బాలు, కటకం రంగయ్య, వేమా నరసింహులు, ఊట్ల పోలయ్య, చలంచర్ల శ్రీను, చెన్నంశెట్టి గురవయ్య, మాలపోలు జక్రయ్య, తాటి పాపయ్య, పాలం యోగిరెడ్డి, రావి వెంకటరావు, ఎనుముల శ్రీనివాసరెడ్డి, మూలె బాలిరెడ్డి, పడిగపాటి చంటి, పులిమి పెద్ద ఆంజనేయులు, గండి గంగయ్య, కొలూరి నరసింహులు, పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, సోమవరపు ఏసులను నియమించారు.

విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే బూచేపల్లి పూజలు


శివాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న బూచేపల్లి

దర్శి (కురిచేడు): దర్శి మండలం ఎర్ర ఓబనపల్లిలో నూతనంగా నిర్మించిన శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాల ప్రతిష్ట కార్యక్రమాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి హాజరయ్యారు. శుక్రవారం ఆయన శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా ప్రజలపై ఆది దేవుని, ఆంజనేయస్వామి కృపాకటాక్షాలు మెండుగా ఉండాలని ప్రార్థించారు. ఆయన వెంట దర్శి, ముండ్లమూరు పార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి, గ్రామ నాయకులు సుబ్బారెడ్డి, పేరం రమేష్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బెల్ట్‌షాపు నిర్వాహకుడి అరెస్టు

15 మద్యం సీసాలు స్వాధీనం


స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలతో పోలీసులు

దొనకొండ (కురిచేడు): దొనకొండ మండలం లక్ష్మీపురం గ్రామంలో బెల్ట్‌షాపు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 15 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు దర్శి సీఐ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఎస్సై వీఆర్ సత్యనారాయణరావు, సిబ్బంది ఖాశీంపీరా, సీహెచ్ సాయిబాబా, ఎస్.శ్రీనివాసరావులు దాడులు నిర్వహించి వెంకటేశ్వర్లును అరెస్టు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని సీఐ శ్రీనివాసరావు హెచ్చరించారు.